# బీఎల్ డిసి సాంకేతికతో ప్రపంచంలోని మొదటి ఎయిర్ కూలర్ ని విడుదల చేసిన సింఫనీ

అక్షర న్యూస్ విజయవాడ, ఏప్రిల్ 20: సానుకూల పర్యావరణ ప్రభావం ప్రాముఖ్యతను, మన భూగోళాన్ని రక్షించడానికి సుస్థిర పద్ధతులు, సాంకేతికతల్లో పెట్టుబడి పెట్టాల్సిన ప్రాధాన్యాన్ని ప్రపంచ భూ దినోత్సవం గుర్తించింది. ఎవాపరేటివ్ ఎయిర్ కూలర్లలో గ్లోబల్ లీడర్ అయిన సింఫనీ లిమిటెడ్ తాజాగా బీఎల్డీసీ టెక్నాలజీ ద్వారా నడిచే అత్యంత శక్తివంతమైన ఎయిర్ కూలర్ల శ్రేణిని ప్రపంచంలోనే మొదటిసారిగా ప్రారంభించింది. ఇతర కూలర్లతో పోలిస్తే ఇవి 60% తక్కువ విద్యుత్తును వినియోగిస్తాయి, ఫలితంగా సంవత్సరానికి రూ.2000 వరకు కరెంటు బిల్లు ఆదా అవుతుంది.



80 లీటర్లు, 55 లీటర్లు, 30 లీటర్ల వాటర్ ట్యాంక్ సామర్థ్యంతో బీఎల్డీసీ శ్రేణిలో 3 మోడళ్లను కంపెనీ విడుదల చేసింది. 7 స్పీడ్ ఆప్షన్లు, 8 గంటల వరకు నైట్ స్లీప్ మోడ్, టచ్ స్క్రీన్ కంట్రోల్ ప్యానెల్, వాటర్ ట్యాంక్ ఖాళీ అయితే అలారం లాంటి అదనపు ఫీచర్లు కూడా ఇందులో ఉన్నాయి. సింఫనీ కూలర్లు ఏడాదికి 18 చెట్లను నాటడంతో సమానమైన కార్బన్ ఫుట్ ంటును లి ఒక కూలర్కు తగ్గించేలా రూపొందాయి. ఏసీలతో పోలిస్తే ఇవి కేవలం 10% విద్యుత్తునే వాడుకుంటాయి.

ఈ సందర్భంగా సింఫనీ లిమిటెడ్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ అచల్ బకేరీ మాట్లాడుతూ, “సింఫనీలో, ఇది ‘థింకింగ్ ఆఫ్ టుమారో అనే మా బ్రాండ్ ట్యాగ్ లైన్ ద్వారా ప్రతిబింబిస్తుంది. ఈ కొత్త ఎయిర్-కూలింగ్ శ్రేణితో, సింఫనీ వినియోగదారులకు సుస్థిర ఎయిర్ కూలింగ్ గ్లోబల్ లీడర్ గా తన స్థానాన్ని మెరుగుపరుచుకుంటోంది. ఎయిర్ కూలింగ్ భవిష్యత్తును విప్లవాత్మకంగా మారుస్తుందని మేము ఖచ్చితంగా నమ్ముతున్నాము” అన్నారు.